నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బంజారాహిల్స్: విద్యుత్ కేబుళ్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల కత్తిరింపుతో పాటు ఇతర పనుల కారణంగా మంగళవారం బంజారాహిల్స్ సబ్ డివిజన్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టీఎస్ పీడీసీఎల్ బంజారాహిల్స్ సబ్ డివిజన్ ఏడీఈ గోపి ప్రకటనలో తెలిపారు.

- జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 86 ఫీడర్ పరిధిలోని రోడ్డు నంబర్ 86, చిట్టెం రాంచంద్రా రెడ్డి నివాసం, బెల్లంకొండ సురేష్ నివాసం ఏరియా, వైఎస్ వివేకానందరెడ్డి ఇంటి తదితర ప్రాంతాల్లో,
- శాలివాహన నగర్ ఫీడర్ పరిధిలోని తవక్కల్ నగర్, అంబేద్కర్‌నగర్, మజీద్ లేన్, బీఎస్ఎన్ఎల్, కీర్తి అపార్ట్‌మెంట్స్ తదితర ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1.30 వరకు కరెంట్ సరఫరా ఉండదు.
- యూసుఫ్‌గూడ సవేరా ఫీడర్ పరిధిలోని శ్రీ కృష్ణదేవరాయనగర్, యూసుఫ్‌గూడ బస్తీ, జీహెచ్ఎంసీ ఆఫీసు, ఎమ్మెల్యే కాలనీ లోటస్ పాండ్ ఫీడర్ పరిధిలోని వైఎస్. జగన్ నివాసం, లోటస్ పాండ్, దామోదర్ రాజ్‌నరసింహ నివాసం పరిసర ప్రాంతాల్లో మంగళ మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు.

హోటల్ నిర్వాహకుడికి జీహెచ్ఎంసీ జరిమానా

బండ్లగూడ,డిసెంబర్ 30: వ్యర్థాలను రోడ్లపై వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాజేంద్ర నగర్ జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్ పేర్కొన్నారు.రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ పరిధిలో ఆరంఘర్ చౌరస్తాలో ఉన్న బృందావన్ హోటల్ యాజమాన్యం రోడ్లపై చెత్తా చెదారం పడేశారు.ఇది గమనించిన జీహెచ్ఎంసీ అధికారులు సోమవారం రూ.3 వేలు జరిమానా విధించారు.ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో వాణిజ్య, వ్యాపార సంస్థల యాజమాన్యంతో పాటు ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలన్నారు.ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బృందావన్ హోటల్‌కు జరిమానా రశీదును అందజేస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

శానిటేషన్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న డీసీ జాకియా సుల్తానా, పాల్గొన్న సిబ్బంది

నాలా పూడికతీత పనులు పరిశీలిస్తున్న ఈఈ రాజ్‌కుమార్

పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలి

జూబ్లీహిల్స్,డిసెంబర్ 30: ప్రజలకు పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చూడాలని.. స్వచ్ఛ ఆటోలతో ఇంటింటి చెత్త సేకరణ పకడ్బందీగా చేపట్టాలని జీహెచ్ఎంసీ 19 వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా ఆదేశించారు. సోమవారం యూసుఫ్‌గూడలోని బల్దియా కార్యాలయంలో పారిశుద్ధ్య నిర్వహణపై శానిటేషన్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2024, డిసెంబర్ 31 , 2025 జనవరి 1 నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓహెచ్ డాక్టర్ సాల్మన్, శానిటేషన్ సూపర్‌వైజర్ విజయ్ కుమార్, ఎస్ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా నాలాల్లో పూడికతీత పనులు

నాలాల్లో పూడికతీత పనులను పకడ్బందీగా చేపట్టాలని జీహెచ్ఎంసీ 19 వ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ యూ. రాజ్‌కుమార్ అధికారులను ఆదేశించారు.యూసుఫ్‌గూడ లోని వెంకటగిరి నాలా పూడికతీత పనులను అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈవెంట్ల ఆర్గనైజర్లు జాగ్రత్తలు పాటించాలి

సమావేశంలో మాట్లాడుతున్న మాదాపూర్ ఎస్ఓటీ డీసీపీ పి.శోభన్‌కుమార్

మణికొండ, డిసెంబర్ 30: నూతన సంవత్సర వేడుకల్లో అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు మాదాపూర్ ఎస్ఓటీ డీసీపీ పి.శోభన్‌కుమార్ సూచించారు. సోమవారం మాదాపూర్ జోన్‌లో నూతన సంవత్సరం సందర్భంగా ఈవెంట్స్ నిర్వహించే ఆర్గనైజర్లతో ఆయన సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డ్రగ్స్ వినియోగం, సౌండ్ పొల్యూషన్, ఫైర్ సేఫ్టీ, ఉమెన్ సేఫ్టీ తదితర వాటిపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం డీసీపీ పి.శోభన్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఈవెంట్ వద్ద సీసీ కెమెరాలు అందుబాటులో ఉండాలన్నారు. క్రౌడ్‌ను మేనేజ్ చేసేందుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పి.శ్రీనివాస్ రెడ్డి, మాదాపూర్ ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ ఎన్.సంజయ్‌కుమార్, ఎస్సైలు బాలరాజు, శ్రీనివాసు పాల్గొన్నారు.

బీఈ పరీక్ష ఫీజు స్వీకరణ గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 30: ఓయూ పరిధిలోని అన్ని బీఈ కోర్సుల పరీక్షల ఫీజు స్వీకరణ గడువు పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఈ (ఏఐసీటీఈ), బీఈ (సీబీసీఎస్), బీఈ (నాన్‌సీబీసీఎస్) కోర్సుల మెయిన్, బ్యాక్‌లాగ్, సప్లిమెంటరీ పరీక్ష ఫీజును వచ్చే నెల 3వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని పేర్కొన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు.

అమిత్‌షా.. వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

నారాయణగూడ వైఎంసీఏ చౌరస్తాలో ఆందోళన చేస్తున్న వామపక్షపార్టీల నేతలు

హిమాయత్‌నగర్,డిసెంబర్30: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని పలువురు వామపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు.అమిత్‌షాను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నారాయణగూడ వైఎంసీఏ చౌరస్తాలో ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు పాలడుగు భాస్కర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ, పీవోడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్య,సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత జెవి చలపతిరావు మాట్లాడారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడైన అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించడం సరైన విధానం కాదన్నారు.పార్లమెంట్‌లో ప్రజల సమస్యలపై చర్చించకుండా సభను పక్కదారి పట్టించేందుకే అమిషా ఇలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకిక తత్వాన్ని రక్షించుకునేందుకు ప్రజలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకురాలు అనురాధ, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నేత ప్రవీణ్,ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి,సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రాజా,ఎస్ యూసీఐ(సీ) రాష్ట్ర నేత తేజ,సీపీఎం రాష్ట్ర నేత ఎం.శ్రీనివాస్,నగర కార్యదర్శి ఎం. వెంకటేశ్,నేతలు ఎం.శ్రీనివాస రావు, ఎం. దశరథ్,ఎం,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తిచేయాలి

జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

బంజారాహిల్స్,డిసెంబర్ 30: జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేపట్టిన పెండింగ్ అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ కోరారు. సోమవారం జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతిని కలిసిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ..ఫిలింనగర్ బస్తీలు, ఇందిరా నగర్‌లో సీసీ రోడ్లపనులు పూర్తిఅయ్యేలా చూడాలని కోరినట్లు తెలిపారు.అదేవిధంగా జ్ఞానీజైల్‌సింగ్‌నగర్‌లో రూ.18లక్షలతో రోడ్డుపనులను వెంటనే ప్రారంభించాలన్నారు.దీనికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

నూతన విద్యా విధానం రద్దు చేయాలి

శంషాబాద్ పట్టణంలో ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్, తదితరులు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 30 : నూతన విద్యా విధానం రద్దు చేసి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్ డిమాండ్ చేశారు. సోమవారం శంషాబాద్ పట్టణంలో ఎస్ఎఫ్ఐ 55 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 2020 నూతన విద్యా విధానం రద్దు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం 1970లో కేరళ రాష్ట్రంలో ఏర్పాడిన ఎస్ఎఫ్ఐ దినదినాభివృద్ధి చెందుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కారం చేయడానికి ప్రభుత్వంపై పోరాటాలు చేశామని గుర్తు చేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, విద్యలో కాషాయకరణను తీసుకొచ్చి విద్యా వ్యవస్థను నాశనం చేస్తుందని ఆరోపించారు. దీంతో పాటు అనేక హామీలు ఇచ్చి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.

పెండింగ్‌లో ఉన్న రూ.8700 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పూర్వ ఎస్ఎఫ్ఐ విద్యార్థులు విక్రమ్‌కుమార్, మల్లేష్,సంఘం నాయకులు అరుణ్, మండల కమిటీ సభ్యుడు తరుణ్, అఖిల్, సతీష్, అనూష,ప్రవళిక, దినేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి సహకార సంఘం కృషి

చిన్నగోల్కొండ సహకార సంఘం చైర్మన్ దవణాకర్‌గౌడ్

చిన్నగోల్కొండ సహకార సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్ దవణాకర్‌గౌడ్, తదితరులు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 30 : రైతుల సంక్షేమానికి సహకార సంఘం కృషి చేస్తుందని చిన్నగోల్కొండ సహకార సంఘం చైర్మన్ దవణాకర్‌గౌడ్ తెలిపారు. సోమవారం మండలంలోని చిన్నగోల్కొండ సహకార సంఘం కార్యాలయంలో పలువురు రైతులకు రూ. 22లక్షల 90వేల చెక్కులను నవారి మల్లారెడ్డి, బైకని యాదయ్యయాదవ్‌లకు స్వల్పకాలిక రుణాలు, అమరేందర్ రెడ్డి, భవానీ, సంతోష్, జంగయ్య, కుమార్, దీప, అభిలాష్, రాజశేఖర్‌రెడ్డి, రఘునాథ్ రెడ్డి,శ్రీనివాస్ తదితర రైతులకు రూ.9 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి సహకార సంఘం కృషి చేస్తుందన్నారు. రైతులకు ధీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు ఇచ్చి ఆదుకుంటున్నట్లు వివరించారు. అనంతరం సహకార సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీసీబీ కో-ఆప్షన్ సభ్యుడు మంచర్ల మోహన్‌రావు,దేవేందర్‌రెడ్డి, బాల్యానాయక్, విజయలక్ష్మి,బల్వంత్, రైతులు ఈసీవో యాదయ్య, సిబ్బంది సురేష్,మధుమతి,జగపతి తదితరులు పాల్గొన్నారు.

బస్సులు ఆపండి: రాజేంద్రనగర్ పిల్లర్ నెంబర్ 258 వద్ద ఆర్టీసీ బస్సులు ప్రయాణికుల సౌకర్యార్థం నిలపాలని నియోజకవర్గ పరిధిలోని సులేమాన్ నగర్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఎండీ జహీరోద్దిన్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్టీసీ డీఎం బద్రీనాథ్‌కు వినతి అందజేశారు. కొంతకాలంగా ఆర్టీసీ బస్సులు ఆపక పోవడం వల్ల రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని హుస్సేన్ నగర్,మహ్మద్ నగర్, తదితర ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎం సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు అబ్దుల్ రహమ్మాన్ ,దౌలత్ పాష, ఎండీ సలీమ్,దేవదాసు,రవి తదితరులు ఉన్నారు. - వ్యవసాయ యూనివర్సిటీ

ప్రభుత్వ దవాఖానలోనే..

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణులకు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని.. నమోదు చేపట్టిన వైద్య సిబ్బందే ప్రసవం పూర్తయ్యే వరకు వెంట ఉండాలని శ్రీరాంనగర్ క్లస్టర్ ఎస్‌పీహెచ్ఓ డాక్టర్ విజయనిర్మల పేర్కొన్నారు. సోమవారం రహ్మత్‌నగర్‌లోని శ్రీరాంనగర్ పీహెచ్‌సీలో యాంటినెంటల్ కేర్‌పై వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆరోగ్య సమస్యలున్న హైరిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు ప్రతి గర్భిణి ప్రభుత్వ దవాఖానలలోనే ప్రసవం పూర్తిచేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. -జూబ్లీహిల్స్

10న వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ నిర్వాహకులు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఏఈవో రమేష్

హిమాయత్‌నగర్, డిసెంబర్ 30: వైకుంఠ ఏకాదశి సందర్భంగా 2025 జనవరి 10న హిమాయత్‌నగర్,లిబర్టీలోని బాలాజీ భవన్,జూబ్లీహిల్స్‌లోని వేంకటేశ్వరస్వామి దేవాలయాల్లో ఉత్తర ద్వారా స్వామి వారి దర్శనం కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు టీటీడీ హైదరాబాద్ ఏఈవో యు.రమేష్ తెలిపారు.సోమవారం హిమాయత్‌నగర్‌లోని టీటీడీ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని సూర్యోదయానికి ముందే 3:30గంటలకు ప్రముఖులకు (వీఐపీ) 30 నిమిషాల పాటు స్వామి వారి దర్శనం కల్పిస్తున్నామని, ఉదయం నుంచి రాత్రి 10 గంటలకు వరకు నిర్విరామంగా సర్వదర్శనం ఉంటుంద న్నారు. వేకువ జామున 1నుంచి 3 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల, కొలువ, పంచాగ శ్రవణం ఏకాంత సేవలు నిర్వహించి 3:30 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం కల్పిస్తామని తెలిపారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని టీటీడీ ఆలయంలో అన్నమయ్యకీర్తనలు,ప్రవచనములు జరుగుతాయన్నారు.ఈ సమావేశంలో టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ సహాయ కార్యనిర్వాహణ అధికారి సత్యనారాయణ,ప్రతినిధులు శ్రీనివాస్, హరికిషన్ పాల్గొన్నారు.

వాయిదా పడిన పరీక్షల తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలో వాయిదా పడిన వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి చెందిన నేపథ్యంలో ఈనెల 27న రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో ఆ రోజు జరగాల్సిన అన్ని పరీక్షలను అధికారులు వాయిదా వేశారు. బీఏ, బీబీఏ, బీఎ స్సీ, బీఎస్సీ ఆనర్స్ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షను వచ్చే నెల 2న, ఎంబీఏ వన్‌టైం చాన్స్ పరీక్షను వచ్చే నెల 3న, మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (ఎండీహెచ్ఎం) పరీక్షను తిరిగి వచ్చే నెల 6న నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్షా సమ యం, పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి మార్పు ఉండదన్నారు.

న్యూ ఇయర్ వేడుకలకు సర్వం సిద్ధం

-ప్రత్యేక ఏర్పాట్లలో నిర్వాహకులు

-పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసిన పోలీసులు

తాగి డ్రైవింగ్ చేయొద్దు:ఎక్కడికక్కడ డ్రంక్ అండ్ డ్రైవ్‌లు

బంజారాహిల్స్,డిసెంబర్ 30: న్యూ ఇయర్ వేడుకలకు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని పబ్స్, బార్ అండ్ రెస్టారెంట్స్‌లో ప్రత్యేక ఏర్పాట్లు పూర్తయ్యాయి. నగరంలోనే అత్యధిక సంఖ్యలో పబ్‌లు ఉన్న ప్రాంతంగా గుర్తింపు పొందిన జూబ్లీహిల్స్‌లో సుమారు 30 పబ్‌లలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రముఖ డీజేల ఆధ్వర్యంలో షోలలో పాల్గొనేందుకు యువతీయువకులు ఉత్సాహం చూపుతారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని పబ్స్‌కు పెద్ద ఎత్తున జనం వచ్చే అవకాశం ఉండడంతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఇప్పటికే పోలీసులు ఆదేశాలు జారీ చేశారు.

- పబ్స్‌లో డ్రగ్స్ వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టనున్నామని ఇప్పటికే నగర పోలీసులు ప్రకటించారు. దీంతో పబ్‌లోకి వచ్చేవారిపై నిఘా ఉంటుందని హెచ్చరించారు.
- నిర్దేశిత సమయానికి పబ్స్‌ను మూసేయాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని ఇప్పటికే సూచనలు జారీ చేశారు.
- పబ్స్‌వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు, పార్కింగ్ సదుపాయం కల్పించాలని, మైనర్లను ఎట్టి పరిస్థితిలో అనుమతించవద్దని సూచించారు.
- అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు ఆదేశించారు.
- మద్యం సేవించిన తర్వాత డ్రైవింగ్ చేయకుండా చూడాలని, డ్రైవర్లను నియమించుకోవాలని, క్యాబ్స్‌ను వినియోగించుకోవాలని సూచించారు.
- ఎక్కడికక్కడ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేస్తామని, రోడ్లపై వేగాన్ని నిరోధించేందుకు ప్రత్యేకంగా బారికేడ్లను ఏర్పాటు చేస్తామని పోలీసులు పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.

హాస్టల్ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న మధురానగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్

అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు

వెంగళరావునగర్, డిసెంబర్ 30:న్యూ ఇయర్ వేడుకల్లో అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మధురానగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం మధురానగర్ కమ్యూనిటీ హాల్‌లో పోలీసు స్టేషన్ పరిధిలోని హాస్టళ్ల నిర్వాహకులతో ఆయన సమావేశమయ్యారు. నూతన సంవత్సర వేడుకలను జనవరి ఒకటో తేది రాత్రి ఒంటిగంట కల్లా పూర్తి చేసుకోవాలని సూచించారు. లేడీస్ హాస్టళ్ల ముందు న్యూసెన్సు చేయొద్దని..అలా చేస్తే చట్టపరంగా కేసులు పెడుతామని హెచ్చరించారు. డీజే సౌండ్‌లు ఏర్పాటు చేయడం, రోడ్లపై న్యూసెన్సు చేయడం వంటివి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు బాల్‌రాజ్,సాయికుమార్‌గౌడ్ తో పాటు ఎల్లారెడ్డిగూడ,మధురానగర్ తదితర ప్రాంతాల నుంచి సుమారు 120 మంది హాస్టల్ నిర్వాహకులు హాజరయ్యారు.

వ్యక్తి ఆత్మహత్య

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 30: ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన ఘటన సోమవారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మండలం మదన్‌పల్లి గ్రామపరిధిలోని ఓరియంట్ గార్డెన్‌లో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. అతడి వద్ద జేబులో దొరికిన ఫోన్ల బుక్కు ద్వారా అతడు మహబూబ్‌నగర్ జిల్లా కోడూరు మండలం, గ్రామానికి చెందిన వడ్డె రాజు (40)గా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

క్రైస్తవుల మనోభావాలు దెబ్బతీయొద్దు

ఖైరతాబాద్, డిసెంబర్ 30 : క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీసే విధంగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని లూథరన్ చర్చి పాస్టర్ రెవరెండ్ డాక్టర్ జీవన్ కుమార్ కోరారు. లక్డీకాపూల్‌లోని చర్చి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడేండ్ల క్రితం ఇద్దరు పాస్టర్ల మధ్య జరిగిన గొడవను ఈ ఏడాది క్రిస్మస్ రోజు జరిగినట్లు పలు యూట్యూబ్ చానెల్స్‌లో ప్రదర్శించారన్నారు. క్రైస్తవ సమాజాన్ని కించపరిచే విధంగా ప్రసారం చేస్తున్న సదరు చానెల్స్‌పై చర్యలు తీసుకోవాలని, త్వరలోనే హైదరాబాద్ సీపీని కలుస్తామన్నారు. ఈ సమావేశంలో వెరోనిక, సునీల్, జ్ఞానప్రకాశ్ రావు, మణికుమార్, శ్యామ్‌సుందర్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విజ్ఞానవంతులుగా ఎదగాలి

జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 30: విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో పరిజ్ఞానవంతమైన విద్యను అభ్యసించి తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అన్నారు. రాజేంద్రనగర్ మండల స్థాయి సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ పోటీలు సోమవారం మైలార్‌దేవ్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగాయి. మండల పరిధిలోని 10వ తరగతి విద్యార్థులు పాల్గొని పరీక్షలు రాశారు. ఇంగ్లిష్ మీడియంలో కార్తీక్, ఆదిత్యకుమార్, రాగ భవ్యలు, తెలుగు మీడియంలో రాజ్‌కుమార్, భువనేశ్వరి, శివ త్రివేణిలు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయికి ఎంపియ్యారు. ఈ సందర్భంగా శంకర్‌రాథోడ్ విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులు బాగా చదివి రాష్ట్రస్థాయికి ఎంపికై రాజేంద్రనగర్ మండలం పేరును ముందు వరుసలో నిలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా సాంఘిక శాస్త్ర ఫోరం ప్రధాన కార్యదర్శి ఏ.జంగయ్య, రాజేంద్రనగర్ మండల సాంఘిక శాస్త్ర ఫోరం కన్వీనర్ ఆర్.అనురాధ, సి.హెచ్.అంజయ్య, మధుకర్‌రెడ్డి, ప్రభాకర్, సీతయ్య, రేణుకా, జనార్దన్‌చారి, సి.హెచ్. అంజయ్య, జ్యోత్స్న, ప్రసన్న లక్ష్మి, రాజు, భారతీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిధులతో క్రిస్మస్ విందు

జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని పేద క్రైస్తవుల కోసం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో క్రిస్మస్ విందు కార్యక్రమం సోమవారం రాత్రి నిర్వహించారు. ఫిలింనగర్ 18బస్తీలకు చెందిన పలు చర్చిలకు చెందిన పాస్టర్ల ఆధ్వర్యంలో పటేల్‌నగర్ చర్చివద్ద క్రిస్మస్ ఫీస్ట్ నిర్వహించారు. రూ.2